
# నవ్వుల జల్లు

## (ముష్టివాడితో ముఖాముఖి)

జె.ఎల్. నరసింహం




పిచ్చేశ్వర్రావు ఓ పత్రికలో విలేఖరిగా పని చేస్తున్నాడు. పండగరోజు పొద్దున్న అరుగుమీద కూర్చుని కాఫీ తాగుతున్న పిచ్చేశ్వర్రావుకు ఓ ముష్టివాడు రావటం కనిపించింది. ముష్టివాడు వస్తూనే అమ్మా! అన్నం పెట్టు తల్లీ, వేడి, వేడి అన్నం పెట్టమ్మా అని హృదయవిదారకంగా అరిచాడు.

ఛీ! ఫో! పైకి వెళ్ళు గొంతు చించుకుని అరిచాడు పిచ్చేశ్వర్రావు.

అదేంటి బాబూ! అందరం పైకెళ్ళేవాళ్ళమే. ఉట్టి కట్టుకుని ఊరేగేవాళ్ళు ఎవరూ లేరు! చెప్పాడు ముష్టివాడు వెటకారంగా.

ఆ ముష్టివాడు టిపికల్‌గా కనిపించి, వాణ్ణి ఇంటర్వ్యూ చేద్దామనిపించింది పిచ్చేశ్వర్రావుకి. ఆ! చూడు బాబూ! నీకు వేడివేడిగా అన్నం పెట్టిస్తాను. నేను అడిగే వాటికి సరిగ్గా సమాధానం చెప్పాలి అన్నాడు.

అడగండి బాబూ! మీలాంటి వోరు అడిగితే చెప్పకుండా దాచుకొనే యెదవనుకాను బాబూ! అడగండి.

నీ పేరేమిటి? అడిగాడు పిచ్చేశ్వర్రావు.

బిచ్చపతి బాబయ్యా! వొయసు 50 సం.లు.

ఆ! చూడు భిక్షపతీ నువ్వు ఎన్నాళ్ళు నుంచి అడుక్కుంటున్నావు.

సిన్నప్పట్నుంచి బాబయ్యా! సిన్నప్పుడు స్కూల్లో సదుంకొనేటప్పుడు తోటిపిల్లల దగ్గర బలపాలు, పెన్సిల్ ముక్కలు అడుక్కునేవోణ్ణి బాబూ!

ఆ రోజుల్లో డబ్బులు కడితే స్కూల్లో మధ్యాహ్నం వుప్మా పెట్టేవోరు బాబూ! మా అయ్య డబ్బులు కట్టేవోడు కాదండి. అందుకొసమే అళ్ళ దగ్గర, ఈళ్ళ దగ్గర వుప్మా అడుక్కుని తినేవోణ్ణి. అది బాబయ్యా! ఆయిధంగా నా ముష్టిజీవితం ప్రారంభమయింది.

భిక్షపతి సమాధానంతో పిచ్చేశ్వర్రావుకి హుషారొచ్చింది. ఆ! చూడు భిక్షపతి నువ్విలా అడుక్కుని తింటున్నావుగదా! నీకు సిగ్గుగా లేదూ! అడిగాడు పిచ్చేశ్వర్రావు.

లేదు బాబయ్యా! సేనా సంతోషంగా వుంది. నేను గర్వపడుతున్నాను బాబూ! పైగా ఈ అడుక్కోవడం పురాణకాలం నుంచి వుంది కదా!

తలగోక్కున్నాడు పిచ్చేశ్వర్రావు. చాలా విచిత్రంగా ఉందే! అయితే మన పురాణ కాలం నుంచి అడుక్కోవటం వుంది అంటావు.

హ్హి... హ్హి... హ్హి అవును బాబూ! దేవతలు, రుషులు ఇష్ణుమూర్తి వోర్ని వొరాలు అడుక్కునే వోరండీ. మరి రాచ్చసులు బెమ్మదేవుణ్ని వొరాలు అడుక్కోనేదండి. ఇలా తిరగేస్తే చాలా దూరం పోవాలండి.

వాడి పురాణ పరిజ్ఞానానికి పరవశించిపోయాడు పిచ్చేశ్వర్రావు. ఆ! చూడు, నీకు 50 సం.ల వయస్సు ఉందన్నావు కదా! మరి పెళ్ళి సంసారం ఏమైనా ఉన్నాయా?

(సిగ్గుతో మెలికలు తిరగిపోతూ) అయింది బాబూ! నాకిద్దరు భార్యలండి. ఒకత్తి సికింద్రాబాదులో ఉంటుందండి! రెండోది హైదరాబాదులో ఉంటుందండి

ఆశ్చర్యంతో బిగుసుకుపోయిన పిచ్చేశ్వర్రావు అడిగాడు మరింత ఆశ్చర్యంగా. మాకన్నా నువ్వే నయమయ్యా! మరి నీకు ఇద్దరు భార్యలతోటి గొడవలు లేవా?

చిద్విలాసంగా నవ్వుతూ సిగరెట్ పీకముట్టించాడు భిక్షపతి. భలే పెశ్న అడిగారండి. గొడవలెందుకు వత్తాయండి. సికింద్రాబాదులో అడుక్కున్నప్పుడు సిన్నదాని దగ్గరుంటావండి. హైదరాబాదులో అడుక్కునేటప్పుడు పెద్దదాని దగ్గరుంటా నండి. ఆదివారం మాత్రం అడుక్కోనండి. ఆళ్ళిద్దర్ని తీసుకొని సినేమాకో, సికారుకో పోతావండి.

బాగుందయ్యా భిక్షపతి. మరి ఏభైఏళ్ళ వయస్సు వచ్చిన నువ్వు ఇంకా దుక్కముక్కలా ఉన్నావు. ఏమిటి? నీ ఆరోగ్య రహస్యం? ఏదైనా వ్యాయామం చేస్తావా?

లేదండి బాబూ! నాకెందుకండి యాయామం. అడుక్కోడానికి రోజూ పది కిలోమీటర్లు తిరుగుతావండి. మా వృత్తిలో ఉంది బాబూ యాయామం.

ఇన్ని విషయాలు చెప్పావు మరి నీ ఆదాయం ఎలా

ఉంటుంది? ఎంత ఉంటుంది?

ఏదో భగవంతుడి దయవల్ల బాగానే ఉంట దండి. అడుక్కున్నదంతా తెచ్చి నేను, భార్య మా ఆఖరోడు ఓపోట రాసిగా పోత్తామండి. కావలసింది తిని, మిగతాది పిజ్‌లో పెట్టుకుంటామండి. మద్దేనం నిద్దరోయి లేచేక దాన్ని యెచ్చబెట్టి పిట్టిక్ చంచుల్లో కట్టి బిజీగా ఉండే చెంటర్లో అమ్మేత్తా మండి. వొచ్చిన డబ్బుల్ని వొడ్డీకి తిప్పుతానండి.

వాడి జవాబుకి అదిరిపోయాడు పిచ్చేశ్వర్రావు. (సర్దుకొని) మరి ఎంతోమంది అడుక్కుంటారు కదా! అందరూ ఇందులో రాణిస్తారా? లేక ఏమైనా రాణించడానికి ప్రత్యేకమైన గుణాలు కావాలా?

కావాలి బాబూ! అడుక్కోవటం ఆర్టు బాబూ. అడుక్కునే పెతీ వోడికీ నటనలో పెవేశం ఉండాలండి అడుక్కునే వోడు నటుడుగా రాణిత్తాడండి. సమయాన్ని బట్టి సందర్భాన్ని బట్టి ఏసే కేకలోను, పాడే పాటలోను, నడిసే నడకలోమా మార్పుతెచ్చే పేయాలండి.

చాలా సంతోషం భిక్షుతి, నీ ఫోటో పేపర్లో వేయించి నువ్వు చెప్పిన విషయాలు కూడా పేపర్లో రాస్తాను. మరి ఆఖరిగా ఒక్క ప్రశ్న. నీకు పిల్లలెంతమంది? వాళ్ళేం చేస్తున్నారు..?

నాకు మొత్తం ఎనిమిది మంది పిల్లలు బాబూ. నలుగురు ఆడపిల్లలు, నలుగురు మగపిల్లలు బాబూ! ఆడపిల్లలందరికి పెళ్ళిళ్ళు సేసేనానండి. అల్లుళ్ళు కోస్తా, ఆంధ్రా జిల్లాలో హైలెవల్లో అడుక్కుంటున్నారండి కాని...... కాని.........

ఊ... కాని... అని ఆగిపోయావేం అడిగాడు పిచ్చేశ్వర్రావు.

ఏం? సెప్పమంటారు బాబూ! సదువు, సదువు అని నా పెద్దకొడుకు ఎం.ఏ., సదివారు బాబూ. అన్న సదూకొంటున్నాడు మాకెందుకు సదువు సెప్పించవు అని అడిగారు తర్వాతి ఇద్దరూ సదువుకున్నారు బాబూ! ఈ రోజుల్లో ఈ యెదవలకి, ఉద్యోగాలిచ్చే యెదవలు ఎవుళ్ళు బాబూ! అటు ఉద్యోగము రాక, ఇటు అడుక్కోమా లేక పస్తులు పడుకుంటున్నారు బాబూ!

కాని! కాని! నా ఆఖరోడు నా ఆశాజ్యోతి బాబూ. ఆడు సెమ్తక్లాసులో సదువు ఆపేసి, నాకు అండగా నిలిచాడు బాబూ! పెబుత్వం ఉద్యోగం ఇయ్యలేదని తిట్టిపోయ్యకుండా, వాడికివాడే ఉపాధి ఎతుక్కున్నాడు బాబూ!


మా వృత్తి రోజురోజుకీ పెరిగేదే కాని తరిగేది కాదుగా నత్తాను బాబూ!

'ఆ! అన్నం తిని నెళుదువుగాని పిచ్చేశ్వర్రావు చెప్పాడు.

అలాగే బాబూ! ధర్మ పెబువులు ఇంత ఆవకాయి నెయ్యి యేసి పెట్టించుబాబు!

# మహోమనీషి

# రాజీవ్‌గాంధీ



భారత దేశ మాజి ప్రధాన మంత్రి, ప్రజల ప్రియతమ యువనాయకుడు, భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షులు, భారత జాతి మార్గదర్శి, ప్రపంచ ప్రజల ఉజ్వలజ్యోతి, మహోజ్వల మానవతా మూర్తి శ్రీ రాజీవ్‌గాంధీ 21 మే 1991 దినమున భారత దేశ సమగ్రత మరియు ప్రజాస్వామ్య పరిరక్షణలో రాజకీయ కుతంత్రుల బాంబు ప్రేలుడుకు బలియై అసువులు బాసిన అమరజీవి, త్యాగమూర్తి, మహోమనీషి. భారత ప్రజల ప్రేమతో, భక్తితో ఆరాధించే రాజీవ్ వీరమరణ స్పంధనే ఈ అమర కవిత.

ఇందిరా, ఫిరోజ్
ప్రియతమ తనయుడు రాజీవ్‌గాంధీ,
జాతినేత, భారతదేశ ఉజ్వల జ్యోతి,
దేశ సమగ్రత పరిరక్షణకు
జాతి ఐక్యతను సుస్థిరతకు

ప్రజాస్వామ్య పటిష్ఠతకు
భారతదేశ సమగ్ర ప్రగతి సాధనకు
అహర్నిశలు శ్రమిస్తూ
ఎన్నికలు ప్రచార సభలో
స్వార్థపర కసాయి నాయకుల
కుతంత్రాలలో
ప్రాణాన్నే కోల్పోయిన
వీరమూర్తి, త్యాగమూర్తి
నీకనే మా జోహార్లు
నీకినే మా పుష్పాంజలి

ప్రియతమ రాజీవ్
నీ మరణముతో
మేము దుఃఖములో ఉన్నాడు
దిక్కు తెలియకున్నాడు
ఐన
నీ స్థానము మనజాతి చరిత్రలో
ఆ చంద్రార్కము
మరువలేని మహోశకము
నీవు వేసిన బాట
చూపిన వెలుగు
మాకెంతో ఉత్తేజము
మాకందరికి మార్గదర్శకము
నీ ఆశయాల సాధనకొరకు
ఉజ్వల భవిష్యత్ నిర్మాణానికి
అంకితమై దివరాత్రులు కృషి చేస్తామని
ప్రతిజ్ఞ చేస్తూ జీవిస్తాము.

— జి. హన్మంతరెడ్డి

